www.ksetbeechiacademy.com



# GENERAL PAPER ON TEACHING AND RESEARCH APTITUDE
## బోధన మరియు పరిశోధనా సామర్థ్య పత్రిక
## Paper – I
## పేపర్ – I

B

1. Which one of the following sampling methods is based on probability ?
   (A) Quota sampling
   (B) Stratified sampling
   (C) Judgement sampling
   (D) Purposive sampling

2. When planning to do as social research, it is better to
   (A) Approach the topic with an open mind
   (B) Do a pilot study before getting stuck into it
   (C) Be familiar with literature on the topic
   (D) Forget about theory because this is practical

3. The type of research that lay the foundation for the formulation of different hypothesis of research problems is known as
   (A) Exploratory Research
   (B) Experimental Research
   (C) Descriptive Research
   (D) Conclusive Research

4. Which one of the following is the first step in a research process ?
   (A) Selection of Topic
   (B) Preparation of questionnaire
   (C) Formulating research problem
   (D) Development of Hypothesis

1. ఈ క్రింది ప్రతిరూప కల్పన పద్ధతులలో ఏది సంభావ్యత పై ఆధారపడినట్టిది ?
   (A) కోటా (అంశము) ప్రతిరూపకల్పన
   (B) స్తరిత ప్రతిరూపకల్పన
   (C) వివేచనాత్మక ప్రతిరూపకల్పన
   (D) ఉద్దేశిత ప్రతిరూపకల్పన

2. సామాజిక పరిశోధనగా చేయడానికి ఆలోచన చేసేటప్పుడు
   (A) విషయమును విశాల దృక్పథంతో సమీపించడం మంచిది
   (B) దానిలో ఇరుక్కునే ముందు ఒక ప్రాథమిక (పైలట్) అధ్యయనం చేయడం మంచిది
   (C) ప్రకటితమైన విషయ సంపదతో ఎరుక ఏర్పరుచుకొనుట మంచిది
   (D) ఇది అభ్యాస సిద్ధమైనది కాబట్టి, సైద్ధాంతికతను గురించి మరచిపోవడం మంచిది

3. పరిశోధన సమస్యల యొక్క విభిన్న పరికల్పనలను రూపొందించడానికి పునాది వేసే పరిశోధనా మాదిరికి పేరు
   (A) వివరణాత్మక పరిశోధన
   (B) ప్రయోగాత్మక పరిశోధన
   (C) వర్ణనాత్మక పరిశోధన
   (D) నిర్ణయాత్మక పరిశోధన

4. ఈ క్రింది వానిలో ఏది ఒక పరిశోధనా ప్రక్రియలో మొదటి సోపానము ?
   (A) విషయము (ప్రకరణము) ఎంపిక
   (B) ప్రశ్నావళి తయారు చేయడం
   (C) పరిశోధన సమస్యను రూపకల్పన చేయడం
   (D) పరికల్పన యొక్క పరిణతి (విస్తరణ)



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



5. Which of the following skills are required for a good teacher to discharge his duties effectively in the classroom ?
   I) Knowledge of students' needs.
   II) Mastery over the content.
   III) Knowledge of Technology.
   IV) Use of ICT in teaching and learning process.

   (A) I, II, III (B) II, III, IV
   (C) I, II, IV (D) I, II, III, IV

6. Which of the following sentences are true with respect to methods of teaching ?
   I) Lecture method is the best method among all when the number of students are large.
   II) Student is kept in the place of an original Investigator in Heuristic method.
   III) Project method begins with the 'sensing of the problem'.
   IV) The main principles for problem solving method is 'Learning by doing' and 'Learning by living'.
   V) Pragmatists developed Inductive Method.

   (A) I, II, III (B) I, II, IV
   (C) I, II, III, IV (D) I, II, III, IV, V

7. Which one of the following is an indication of the quality of a Research Journal ?
   (A) Impact Factor
   (B) h-index
   (C) Circulation
   (D) Rate of acceptance of research papers

8. Which of the following Indicates the Intra Individual differences ?
   (A) Ravi is more Intelligent among his peers
   (B) Ravi is very punctual to his class
   (C) Ravi likes reading but not writing the notes
   (D) Ravi is good at manipulation of things among his friends

5. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో తన బాధ్యతలను ప్రభావవంతంగా నిర్వర్తించడానికి క్రిందనీయబడిన నైపుణ్యాలలో ఏది అవసరము ?
   I) విద్యార్థుల అవసరాలకు సంబంధించిన జ్ఞానం.
   II) విషయ పరిజ్ఞానం మీద పట్టు.
   III) సాంకేతికతా వినియోగ పరిజ్ఞానం.
   IV) బోధనాభ్యసన ప్రక్రియలో ICT వినియోగం.

   (A) I, II, III (B) II, III, IV
   (C) I, II, IV (D) I, II, III, IV

6. బోధనా పద్ధతులకు సంబంధించి క్రిందనీయబడిన వాక్యాలలో ఏవి సత్యమైనవి ?
   I) విద్యార్థుల సంఖ్య గరిష్ఠంగా ఉన్నప్పుడు అన్ని బోధనా పద్ధతులలో ఉపన్యాస పద్ధతే ఉత్తమమైనది.
   II) హ్యూరిస్టిక్ పద్ధతిలో విద్యార్థి అన్వేషకుని స్థానంలో ఉంచబడుతాడు.
   III) ప్రకల్పనా పద్ధతి 'సమస్యను గుర్తించడం'తో మొదలవుతుంది.
   IV) సమస్యా పరిష్కార పద్ధతిలో ఇమిడియున్న ముఖ్య సూత్రాలు – చేయడం ద్వారా అభ్యసనం, జీవించడం ద్వారా అభ్యసనం.
   V) ఆగమన పద్ధతిని వ్యావహారిక సత్తావాదులు అభివృద్ధి పరిచారు.

   (A) I, II, III (B) I, II, IV
   (C) I, II, III, IV (D) I, II, III, IV, V

7. ఈ క్రింది వానిలో ఏది, ఒక పరిశోధన పత్రిక (జర్నల్) యొక్క శ్రేష్టతకు ఒక చిహ్నము ?
   (A) ఇంపాక్ట్ (ప్రభావ) కారకము
   (B) h-సూచిక
   (C) వ్యాప్తి
   (D) పరిశోధన పత్రముల అంగీకార రేటు

8. క్రింది వాటిలో వ్యక్తంతర భేదాన్ని సూచించే వాక్యము ఏది ?
   (A) రవి తన సమవయస్కులలో ప్రజ్ఞాశాలి
   (B) రవి తరగతి గదిలో సమయ పాలన పాటించే విద్యార్థి
   (C) రవి చదవడానికి ఇష్టపడినంతగా రాయడానికి ఇష్టపడడు
   (D) రవి తన స్నేహితులందరి కన్నా ఎక్కువ వ్యవహార దక్షత కలిగిన వాడు



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



9. According to Burton 'Teaching is the stimulation, guidance, direction and encouragement of learning'. Based on the above definition match the following four terms and select the correct code.

| Set-I | Set-II |
|---|---|
| (a) Stimulation | (I) To achieve maximum learning |
| (b) Guidance | (II) To achieve good ranks |
| (c) Direction | (III) Motivation to learn new things |
| (d) Encouragement | (IV) To reach pre determined goals |
| | (V) To develop students capabilities, skills and attitudes |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | V | IV | I |
| (B) | III | II | IV | V |
| (C) | II | I | III | V |
| (D) | II | I | V | III |

10. Which of the following sentences are true with regards to levels of teaching ?

I) Reflective level teaching is problem centered.

II) The main objective of reflective level teaching is creative thinking and original thinking.

III) Main focus of the memory level teaching is 'Mastery of the concept'.

IV) Memory level teaching is thoughtful and embraces committing factual material to memory.

V) Understanding level of teaching establishes relationship between principles and solitary facts.

VI) Understanding level of teaching was propounded by Morrison but memory level teaching by Bigge.

(A) I, II, V (B) I, II, VI

(C) I, II, III, IV (D) I, II, III, IV, V

9. బర్టన్ నిర్వచనం ప్రకారం 'బోధన అనేది ప్రేరణ, మార్గదర్శకత్వం, దిశానిర్దేశం, ప్రోత్సాహం ద్వారా అభ్యసనాన్ని జరిపేది. పై నిర్వచనం ఆధారంగా క్రిందనీయబడిన రెండు పంక్తులలోని నాలుగు మూలకాల్ని జతపరచి సరిఅయిన కోడ్‌ను ఎంపిక చేయడం.

| పంక్తి-I | పంక్తి-II |
|---|---|
| (a) ప్రేరణ | (I) గరిష్ఠ అభ్యసనాన్ని సాధించడం |
| (b) మార్గదర్శకత్వం | (II) మంచి ర్యాంకులను సాధించడం |
| (c) దిశానిర్దేశం | (III) క్రొత్త విషయాలను నేర్చుకోవాలనే ప్రేరణ |
| (d) ప్రోత్సాహం | (IV) ముందే నిర్ధారించిన గమ్యాలను చేరుకోవడం |
| | (V) విద్యార్థుల సామర్థ్యం, నైపుణ్యాలు, వైఖరులను అభివృద్ధి చేయుట |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | V | IV | I |
| (B) | III | II | IV | V |
| (C) | II | I | III | V |
| (D) | II | I | V | III |

10. బోధనా స్థాయిలకు సంబంధించి క్రిందనీయబడిన వాక్యాలలో ఏవి సరైనవి ?

I) పర్యాలోచక బోధన సమస్యా కేంద్రీకృతమై ఉంటుంది.

II) పర్యాలోచక స్థాయి బోధన యొక్క ముఖ్య లక్ష్యం సృజనాత్మకంగా మరియు స్వతఃసిద్ధంగా ఆలోచించడం.

III) స్మృతిస్థాయి బోధన 'భావనలమీద ప్రావీణ్యత' సాధించడం పై దృష్టిసారిస్తుంది.

IV) స్మృతి స్థాయి బోధన ఆలోచనాసహితమే కాకుండ వాస్తవిక విషయాన్ని స్మృతిపథంలోనిలపడానికి కట్టుబడి ఉంటుంది.

V) అవగాహనా స్థాయి బోధన సూత్రాలకు విడిగా ఉన్న వాస్తవాలకు మధ్య సంబంధాల్ని ఏర్పరుస్తుంది.

VI) అవగాహన స్థాయి బోధనను మోరిసన్ ప్రతిపాదిస్తే స్మృతిస్థాయి బోధనను బిగ్గే ప్రతిపాదించారు.

(A) I, II, V (B) I, II, VI

(C) I, II, III, IV (D) I, II, III, IV, V



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



11. The number that fills the place of question mark (?) in the following number series is
13 65 585 7605 129285 ?
(A) 2456415 (B) 2235675
(C) 2980565 (D) 2714985

12. A train leaves Kazipeta at 6.00 am and reaches Vijayawada at 10.00 am. Another train leaves Vijayawada at 8.00 am and reaches Kazipeta at 11.30 am. The time at which these two trains cross each other is
(A) 8.40 am (B) 8.56 am
(C) 9.10 am (D) 9.26 am

13. In a certain examination, the number of students who passed was 4 times the number of those who failed. If there had been 35 fewer students and 9 more had failed, the ratio of passed and failed students would have been 2 : 1. The number of students appeared for the examination is
(A) 140 (B) 145
(C) 150 (D) 155

14. In a certain code if 'OPTIONAL' is written as 'ITPOLANO', how is 'PRACTICE' written in that code ?
(A) CRAPECTI (B) CRAPEICT
(C) CARPECIT (D) RPACITEC

15. A person sold a table at a gain of 15%. Had he bought it for 25% less and sold it for Rs. 60 less, he would have made a profit of 32%. Then the cost price of that table (in Rs.) is
(A) 320 (B) 350
(C) 375 (D) 400

16. Non-verbal communication is mostly used in which of the following micro-teaching skills ?
(A) Probing Questions
(B) Stimulus Variation
(C) Skill of Explanation
(D) Skill of achieving closure

11. ఈ దిగువ సంఖ్యా శ్రేణిలో ప్రశ్నార్థకం గుర్తు (?) ఉన్న స్థానమును పూరించే సంఖ్య
13 65 585 7605 129285 ?
(A) 2456415 (B) 2235675
(C) 2980565 (D) 2714985

12. ఒకరైలు బండి కాజీపేట నుండి 6.00 am కి బయలుదేరి 10.00 am కి విజయవాడ చేరుకొంటుంది. మరో రైలు బండి విజయవాడ నుండి 8.00 am కి బయలుదేరి, కాజీపేట 11.30 am కి చేరుకుంటుంది. ఈ రెండు రైలుబండ్లు త్రోవలో ఒకదానికి మరొకటి ఎదురుపడే సమయం.
(A) 8.40 am (B) 8.56 am
(C) 9.10 am (D) 9.26 am

13. ఒక నిర్దిష్టపరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య, తప్పినవారి సంఖ్యకు 4 రెట్లు, విద్యార్థుల సంఖ్య 35 తక్కువ అయి, 9 మంది అధికంగా తప్పితే, ఉత్తీర్ణులైన మరియు తప్పిన విద్యార్థుల నిష్పత్తి 2 : 1 అయి ఉండేది. ఆ పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య
(A) 140 (B) 145
(C) 150 (D) 155

14. ఒక నిర్దిష్ట కోడ్‌లో 'OPTIONAL' ను 'ITPOLANO', గా రాస్తే, ఆ కోడ్‌లో 'PRACTICE' ని ఎట్లారాస్తారు ?
(A) CRAPECTI (B) CRAPEICT
(C) CARPECIT (D) RPACITEC

15. ఒక వ్యక్తి ఒక టేబుల్‌ను 15% లాభమునకు అమ్మినాడు. అతడు దానిని 25% తక్కువకు కొని, దానిని రూ. 60 తక్కువకు అమ్మి ఉంటే, 32% లాభం పొంది ఉండేవాడు. అప్పుడు ఆ టేబుల్ యొక్క కొన్న వెల (రూ॥లలో)
(A) 320 (B) 350
(C) 375 (D) 400

16. ఈ క్రింది వాటిలో ఏ సూక్ష్మ బోధనా నైపుణ్యంలో అశాబ్దిక సమాచార ప్రసరణం ఎక్కువగా జరుగుతుంది ?
(A) ప్రశ్నలు వేయడం
(B) ప్రేరణా వైవిధ్యం
(C) వివరించే నైపుణ్యం
(D) ముగింపును సాధించే నైపుణ్యం



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



17. **Assertion (A)** : The purpose of higher education is to promote critical and creative thinking abilities among students.

**Reason (R)** : These abilities ensure job opportunities.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

18. In a circular communication the encoder becomes a decoder when there is

(A) Feedback

(B) Criticality

(C) Noise

(D) Audience

19. Identify the correct sequence in the process of communication.

(A) Communicator – Message – Medium – Receiver – Effect

(B) Message – Communicator – Medium – Receiver – Effect

(C) Communicator – Medium – Receiver – Effect – Message

(D) Medium – Communicator – Message – Receiver – Effect

17. **నిశ్చితత్వము (A)** : విద్యార్థులలో విమర్శనాత్మకమరియు సృజనాత్మక ఆలోచనా సామర్థ్యాల్ని పెంపొందించడం ఉన్నత విద్య యొక్క ఉద్దేశము.

**కారణము (R)** : ఈ సామర్థ్యాలు ఉద్యోగఅవకాశాలకు హామీ ఇస్తాయి.

(A) A మరియు R రెండూ సత్యం, A యొక్క సరియైన వివరణ R

(B) A మరియు R రెండూ సత్యం, అయితే A యొక్క సరియైన వివరణ R కాదు

(C) A సత్యం, కానీ R అసత్యం

(D) A అసత్యం, కాని R సత్యం

18. వృత్తాకార సమాచార ప్రసారంలో ఎన్‌కోడర్ పాత్ర మార్చి డీకోడర్‌గా మారే సందర్భం

(A) పరిపృష్టి లభించినపుడు

(B) క్లిష్టత ఉన్నప్పుడు

(C) శబ్దం ఎక్కువగా ఉన్నప్పుడు

(D) శ్రోతలు ఉన్నప్పుడు

19. సమాచార ప్రక్రియలో జరిగే వరుసక్రమాన్ని క్రింది వాటిలో గుర్తించండి.

(A) సమాచార ప్రసారకుడు – సందేశం – మాధ్యమం – సమాచారగ్రహీత – ఫలితం

(B) సందేశం – సమాచార ప్రసారకుడు – మాధ్యమం – సమాచారగ్రహీత – ఫలితం

(C) సమాచార ప్రసారకుడు – మాధ్యమం – సమాచారగ్రహీత – ఫలితం – సందేశం

(D) మాధ్యమం – సమాచార ప్రసారకుడు – సందేశం – సమాచారగ్రహీత – ఫలితం



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com

20. Match the elements in Set-I with the elements in Set-II with respect to barriers of communications. Select the correct code.

| Set-I | Set-II |
|---|---|
| (a) Physical barriers | (I) Use of unclear symbols and graphics |
| (b) Psychological barriers | (II) Not linking the content with the previous knowledge of the students |
| (c) Background barriers | (III) Teaching without Illustrations |
| (d) Language barriers | (IV) To develop prejudices among children |
| | (V) Ill health |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | IV | V | III | I |
| (B) | V | IV | II | I |
| (C) | V | III | II | I |
| (D) | III | IV | I | II |

21. Which of the following are the limitations of written communication ?

I) It is not cost effective.

II) It is not possible to clarify the doubts.

III) It consumes time for encoding the information.

IV) It is not an effective style of communication.

V) There won't be immediate feedback.

(A) I, II, III, IV

(B) II, III, IV, V

(C) I, II, III, V

(D) I, II, IV, V

20. సమాచార ప్రసారణా అవరోధాలకు సంబంధించి క్రిందనీయబడిన రెండు పంక్తులలోని సమూహాలన్ని జతపరచి సరైన కోడ్‌ను గుర్తించండి.

| పంక్తి-I | పంక్తి-II |
|---|---|
| (a) భౌతికపర అడ్డంకులు | (I) స్పష్టతలేని సంకేతాలు, గ్రాఫిక్స్‌ని వినియోగించడం |
| (b) మనోవిజ్ఞానపర అడ్డంకులు | (II) చెప్పబోయే విషయాన్ని విద్యార్థుల పూర్వజ్ఞానంతో లింక్ చేయక పోవడం |
| (c) నేపథ్య క్షేత్ర అడ్డంకులు | (III) దృష్టాంతాలు లేకుండా బోధించడం |
| (d) భాషాపరమైన అడ్డంకులు | (IV) పిల్లలలో దురభిప్రాయాలు ఏర్పడడం |
| | (V) అనారోగ్యం |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | IV | V | III | I |
| (B) | V | IV | II | I |
| (C) | V | III | II | I |
| (D) | III | IV | I | II |

21. క్రింది వానిలో ఏవి వ్రాత పూర్వక సమాచార పరిమితులు ?

I) దీని వలన ఖర్చు ఎక్కువ.

II) ఈ సమాచారంలో సందేహ నివృత్తికి ఆస్కారం లేదు.

III) సమాచారాన్ని ఎన్‌కోడింగ్ చేయడానికి ఎక్కువ సమయం అవసరమవుతుంది.

IV) ఇది ప్రభావవంతమైన సమాచార శైలి కాదు.

V) సత్వర పరిపృష్టికి అవకాశం లేదు.

(A) I, II, III, IV

(B) II, III, IV, V

(C) I, II, III, V

(D) I, II, IV, V




Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



In the following diagram Male is represented by a rectangle, Educated by a triangle, Urban by a circle and Public servants by a square.




Study the figure carefully and answer the following question.

**22.** How many are educated Male but not Urban ?

(A) 4 (B) 5

(C) 10 (D) 11

**23.** In the following question, statements I and II are given followed by conclusions I and II. Taking both the statements to be true, you have to decide which conclusion(s) logically follows from the statements and mark your answer as

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If both I and II follows.
4) If Neither I nor II follows.

**Statements :**

I. Brown is red and Blue is Green.

II. Green is Pink and Yellow is Red.

**Conclusions :**

I. Yellow is Brown.

II. Pink is Blue.

(A) 1 (B) 2

(C) 3 (D) 4


In Questions **24** and **25** there is a definite relation between the first two entries. The same kind of relation must exist between the third and fourth entries. Choose the correct one among the four given options and give it as your answer.

**24.** Architect : Building :: Sculptor : ______

(A) Museum (B) Statue

(C) Chisel (D) Stone

ఈ దిగువ పటంలో పురుషులకు దీర్ఘ చతురస్రంతోను, చదువుకొన్న వారిని త్రిభుజంతోను, పట్టణ ప్రాంతం వారిని వృత్తంతోను మరియు ప్రభుత్వోద్యోగులను చతురస్రంతోను సూచించడమైంది.




ఈ పటమును జాగ్రత్తగా అధ్యయనం చేసి క్రింది ప్రశ్నకు జవాబు ఇవ్వండి.

**22.** పట్టణ ప్రాంతం కాని చదువుకొన్న పురుషులు ఎందరు ?

(A) 4 (B) 5

(C) 10 (D) 11

**23.** ఈ దిగువ ప్రశ్నలో రెండు ప్రవచనములు I మరియు II. వాటికి దిగువన రెండు నిర్ధారణలు ఇవ్వడమైంది. ఈ రెండు ప్రవచనాలను సత్యముగా తీసుకొని, ప్రవచనాల నుండి ఏ నిర్ధారణలు తార్కికంగా అనుసరిస్తుందో నిర్ణయించాలి.

1) నిర్ధారణ I మాత్రమే అనుసరిస్తే మీ సమాధానం 1 అని.
2) నిర్ధారణ II మాత్రమే అనుసరిస్తే మీ సమాధానం 2 అని.
3) నిర్ధారణ I, II లు రెండూ అనుసరిస్తే మీ సమాధానం 3 అని.
4) నిర్ధారణ I, II లలో ఏదీ అనుసరించక పోతే, మీ సమాధానం 4 అని ఇవ్వండి.

ప్రవచనాలు :

I. గోధుమ వర్ణము ఎర్రగాను మరియు నీలి వర్ణము ఆకుపచ్చగాను ఉంది.

II. ఆకుపచ్చ వర్ణము గులాబి వర్ణముగాను మరియు పసుపుపచ్చ వర్ణము ఎర్రగాను ఉంది.

నిర్ధారణలు :

I. పసుపుపచ్చ గోధుమ వర్ణము గాను ఉంది.

II. గులాబి వర్ణము నీలి వర్ణము గాను ఉంది.

(A) 1 (B) 2

(C) 3 (D) 4

**24** మరియు **25** ప్రశ్నలలోని మొదటి రెండు అంశములకు ఒక నిర్దిష్ట సంబంధం ఉంది. ఇదే సంబంధం మూడు మరియు నాలుగు అంశముల మధ్య కూడా వ్యవస్థితం కావాలి. మీకు ఇచ్చిన నాలుగు ఐచ్ఛికాల నుండి సరియైన దానిని ఎంపిక చేసి, దానిని మీ సమాధానంగా ఇవ్వండి.

**24.** ఆర్కిటెక్ట్ : బిల్డింగ్ :: స్కల్ప్టర్ : ______

(A) మ్యూజియం (B) స్టాచ్యూ

(C) చిజెల్ (D) స్టోన్



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



**25.** 4 : 32 :: 7 : ______

(A) 98 (B) 88

(C) 49 (D) 343


The bar graph given below shows the percentage distribution of total expenditures of a company under different heads during 2013. Study the graph carefully and answer questions **26** and **27**.

**25.** 4 : 32 :: 7 : ______

(A) 98 (B) 88

(C) 49 (D) 343

దిగువన ఇచ్చిన బార్ గ్రాఫ్ 2013 సంవత్సరంలో వివిధ పద్దుల క్రింద ఒక కంపెనీ యొక్క మొత్తం ఖర్చుల సంపకాల (విభజన) శాతమును తెలుపుతుంది. ఈ గ్రాఫ్‌ను జాగ్రత్తగా అధ్యయనం చేసి **26** మరియు **27** ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి.




**26.** What is the ratio of total expenditure on infrastructure and transport to the total expenditure on taxes and interest on loans ?

(A) 13 : 11 (B) 11 : 10

(C) 10 : 7 (D) 8 : 7

**27.** If the expenditure on advertisement is Rs. 2.10 crores then the difference between the expenditure on transport and taxes (in lakhs of Rs.) is

(A) 75 (B) 65

(C) 45 (D) 35

**26.** అవస్థాపనము మరియు రవాణా పై చేసిన మొత్తం ఖర్చునకు, పన్నులు మరియు అప్పుల పై వడ్డీల పై చేసిన మొత్తం ఖర్చునకు మధ్యగల నిష్పత్తి

(A) 13 : 11 (B) 11 : 10

(C) 10 : 7 (D) 8 : 7

**27.** వాణిజ్య ప్రకటనల పై చేసిన ఖర్చు రూ. 2.10 కోట్లు అయితే. రవాణా మరియు పన్నుల పై చేసిన ఖర్చుల మధ్య భేదం (లక్ష రూపాయిలలో)

(A) 75 (B) 65

(C) 45 (D) 35




Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



Study the following Pie-charts carefully and answer the questions **28** to **30**. The total players are 4,000 out of which female players are 1600.

Percentage of players
who play different sports




వివిధ క్రీడలలో ఆడే ఆటగాళ్ళ శాతం.

**28.** The number of male players who play Cricket and Tennis together is what percent of the total number of female players ?

(A) 61% (B) 66%
(C) 75% (D) 56%

**29.** What is the total number of male players who play Football, Tennis and Badminton together ?


(A) 1148 (B) 1120
(C) 1048 (D) 940

**30.** What is the ratio of the number of female players who play Cricket to the number of male players who play Football ?

(A) 7 : 39 (B) 8 : 33
(C) 5 : 19 (D) 19 : 37

ఈ దిగువన ఇచ్చిన పీ-పటములను జాగ్రత్తగా అధ్యయనం చేసి **28** నుండి **30** ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. ఇక్కడ మొత్తం ఆటగాళ్ళ సంఖ్య 4,000, వీరిలో స్త్రీ ఆటగాళ్ళు 1600.

Percentage of female players
who play different sports




వివిధ క్రీడలలో ఆడే స్త్రీ ఆటగాళ్ళ శాతం.

**28.** క్రికెట్ మరియు టెన్నిస్ కలిసి ఆడే పురుష ఆటగాళ్ళ సంఖ్య మొత్తం స్త్రీ ఆటగాళ్ళ సంఖ్యలో ఎంత శాతము ?

(A) 61% (B) 66%
(C) 75% (D) 56%

**29.** ఫుట్‌బాల్, టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ కలిసి ఆడే పురుష ఆటగాళ్ళ యొక్క మొత్తం సంఖ్య ఎంత ?

(A) 1148 (B) 1120
(C) 1048 (D) 940

**30.** క్రికెట్ ఆడే స్త్రీ ఆటగాళ్ళ సంఖ్యకు, ఫుట్‌బాల్ ఆడే పురుష ఆటగాళ్ళ సంఖ్యకు మధ్యగల నిష్పత్తి ఎంత ?

(A) 7 : 39 (B) 8 : 33
(C) 5 : 19 (D) 19 : 37



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com


31. **Assertion (A) :** Population control measures taken by people do not necessarily help in controlling environmental degradation.

**Reason (R) :** The relationship between population growth and environmental degradation is rather complex.

Select the correct answer from the following :

(A) A is correct but R is false
(B) A is false but R is true
(C) Both A and R are true and R is the correct explanation of A
(D) Both A and R are true but R is not the correct explanation of A

32. Match the elements in Set-I with the elements in Set-II. of the following Institutions of higher learning. Select the correct code.

| Set-I | Set-II |
|---|---|
| (a) IISC | I) Ahmedabad |
| (b) ISI | II) Khargapur |
| (c) First IIT | III) Bengaluru |
| (d) First IIM | IV) Calcutta |
| | V) New Delhi |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | IV | II | I |
| (B) | V | IV | II | I |
| (C) | III | V | IV | I |
| (D) | II | I | V | III |

33. Which of the following are the incidents related with Air Pollution ?

I) Chernobil incident
II) Trail Episode
III) Meuse valley
IV) Chipko Movement
V) Bhopal Tragedy
VI) Duckdown Incident

(A) I, II, III, IV, V
(B) I, II, III, V, VI
(C) II, III, IV, V, VI
(D) I, II, III, IV, V, VI

31. వాదన **(A) :** జనాభా నియంత్రణ కోసం ప్రజలు తీసుకున్న చర్యలు పర్యావరణ క్షీణత అరికట్టడానికి విధిగా ఉపకరిస్తాయని చెప్పలేము.

కారణము **(R) :** జనాభావృద్ధి, పర్యావరణ క్షీణతకు మధ్యనున్న సంబంధం చాలా సంక్లిష్టమైనది.

పై వాదన కారణాల ఆధారంగా సరైన జవాబును క్రింది వాటిలో ఎంపిక చేయండి :

(A) A సత్యము కానీ R అసత్యము
(B) A అసత్యము కానీ R సత్యము
(C) A మరియు R రెండూ సత్యాలే మరియు R, A యొక్క సరైన వివరణ
(D) A మరియు R రెండూ సత్యాలే కానీ R, A యొక్క సరైన వివరణ కాదు

32. ఉన్నత విద్యా బోధన సంస్థలకు సంబంధించి క్రింది రెండు పంక్తులలోనియబడిన మూలకాల్ని జతపరచి సరైన కోడ్‌ను గుర్తించండి.

| పంక్తి - I | పంక్తి - II |
|---|---|
| (a) IISC | I) అహ్మదాబాద్ |
| (b) ISI | II) ఖర్గపూర్ |
| (c) మొట్టమొదటి IIT | III) బెంగళూరు |
| (d) మొట్టమొదటి IIM | IV) కలకత్తా |
| | V) న్యూ ఢిల్లీ |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | IV | II | I |
| (B) | V | IV | II | I |
| (C) | III | V | IV | I |
| (D) | II | I | V | III |

33. క్రింది వాటిలోని ఏఏ సంఘటనలు వాయు కాలుష్యానికి సంబంధించినవి ?

I) చెర్నోబిల్ సంఘటన
II) ట్రెయిల్ ఉదంతం
III) మ్యూసీ లోయ
IV) చిప్కో ఉద్యమం
V) భోపాల్ దుర్ఘటన
VI) డక్‌డౌన్ సంఘటన

(A) I, II, III, IV, V
(B) I, II, III, V, VI
(C) II, III, IV, V, VI
(D) I, II, III, IV, V, VI


Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



34. **Assertion (A)** : Indoor air pollution is a serious health hazard.

**Reason (R)** : The dispersal of air pollutants is rather limited in Indoor environment.

Select the correct answer from the following :

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true and R is false

(D) Both A and R are false

35. For the protection of fauna our Government has developed various Natural parks and Sanctuaries in India. Which of the following sentences are correct ?

I) Jim Corbett National Park is situated in Madhya Pradesh.

II) Khaziranga game sanctuary is famous for two-horned Rhinoceros.

III) Ranathambore sanctuary is situated in Rajasthan.

IV) Dachigam National Park is established in Jammu and Kashmir.

V) Ghana Bird Sanctuary is situated in Bharatpur.

(A) I, II, III (B) III, IV, V

(C) I, III, IV, V (D) I, II, III, IV, V

34. వాదన (A) : ఇంటిలోని వాయు కాలుష్యం ఒక పెద్ద ఆరోగ్య సమస్య.

కారణము (R) : ఇంటి వాతావరణంలో వాయు కాలుష్య కారకాలను బయటకు పంపడం పరిమితంగా ఉంటుంది.

క్రింది వాటిలో సరైన దానిని ఎంపిక చేయండి.

(A) A మరియు R రెండూ సత్యాలే అయినా R అనేది A యొక్క సరైన వివరణ

(B) A మరియు R రెండూ సత్యాలే అయినా, R అనేది A యొక్క సరైన వివరణ కాదు

(C) A సత్యము మరియు R అసత్యము

(D) A మరియు R రెండూ అసత్యాలే

35. భారతదేశంలో జంతు పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక జాతీయ ఉద్యానవనాలు, అభయారణ్యాలు అభివృద్ధిపరచింది. అయితే క్రిందనీయబడిన వాటిలో ఏవి సత్యమైన వాక్యాలు ?

I) జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనం మధ్య ప్రదేశ్‌లో గలదు.

II) ఖాజిరంగా గేమ్ అభయారణ్యం రెండు కొమ్ముల ఖడ్గమృగాలకు ప్రసిద్ధి.

III) రణతంభోర్ అభయారణ్యం రాజస్థాన్‌లో గలదు.

IV) డచిగామ్ జాతీయ ఉద్యానవనం జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో అభివృద్ధిపరిచారు.

V) ఘూనా పక్షుల అభయారణ్యం భరత్‌పూర్‌లో ఉంది.

(A) I, II, III (B) III, IV, V

(C) I, III, IV, V (D) I, II, III, IV, V



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



**36.** Which of the following gases is responsible for breaking-down ozone in the upper atmosphere by initiating the chain reaction ?

(A) Nitrogen Dioxide

(B) Carbon Dioxide

(C) Chlorine

(D) Hydrogen Sulphide

**37.** According to UGC Act, 1956 which of the following Institutions are empowered to confer the Degrees to students ?

I) A Deemed to be University.

II) A University established by an Act of Parliament.

III) A University/Institution established by a linguistic minority.

IV) A University/Institution established by an Act of Legislature.

(A) I, II, IV (B) I, III, IV

(C) II, III, IV (D) I, II, III, IV

**38.** Which of the following are the objectives of RUSA ?

I) To downgrade the Institutions with poor Infrastructure into autonomous colleges.

II) To ensure adequate number of faculty in all the Institutions of higher learning.

III) To improve overall quality of State Universities.

IV) To create new Institutions through upgrading the existing autonomous colleges.

(A) I, II, III (B) II, III, IV

(C) I, III, IV (D) I, II, III, IV

**36.** క్రింది వాటిలో ఏది గొలుసు ప్రతిచర్యలను ప్రారంభించి ఊర్ధ్వ వాతావరణంలోని ఓజోన్ విచ్ఛిన్నానికి కారణమవుతోంది ?

(A) నైట్రోజన్ డయాక్సైడ్

(B) కార్బన్ డయాక్సైడ్

(C) క్లోరిన్

(D) హైడ్రోజన్ సల్ఫైడ్

**37.** UGC చట్టం, 1956 ప్రకారం క్రిందనీయబడిన సంస్థలు/విశ్వవిద్యాలయాల విద్యార్థులకు డిగ్రీ పట్ట ప్రధానం చేసే అధికారం దాఖలు చేయబడింది ?

I) డీమ్డ్ విశ్వవిద్యాలయం.

II) పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన విశ్వవిద్యాలయం.

III) భాషా అల్పసంఖ్యాకులచే స్థాపించబడిన సంస్థ/విశ్వవిద్యాలయం.

IV) శాసనసభ చట్టం ద్వారా ఏర్పడిన సంస్థ/విశ్వవిద్యాలయం.

(A) I, II, IV (B) I, III, IV

(C) II, III, IV (D) I, II, III, IV

**38.** క్రింది వాటిలో ఏవి RUSA యొక్క ముఖ్య లక్ష్యాలు ?

I) పేలవమైన మౌలిక సదుపాయాలు కలిగిన సంస్థల స్థాయిని తగ్గించి స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన కళాశాలలుగా మార్చడం.

II) ఉన్నత విద్యా సంస్థలన్నింటిలో తగినంత సంఖ్యలో అధ్యాపకులు ఉండేటట్లు చూడడం.

III) రాష్ట్ర సంస్థల యొక్క మొత్తం నాణ్యతను అభివృద్ధిపరచడం.

IV) స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కళాశాలల స్థాయిని పెంచి నూతన సంస్థలను స్థాపించడం.

(A) I, II, III (B) II, III, IV

(C) I, III, IV (D) I, II, III, IV



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



39. Which of the following statements are true with respect to learning programmes in India ?

   I) SWAYAM is a non-conventional learning programme in higher education in India.

   II) Temples, Churches, Viharas etc., are centres of learning come under oriental learning programmes offered Institutions in ancient India.

   III) Present schools, colleges are the Institutions offering conventional learning programmes.

   IV) Oriental Institutions are devoted to Indological studies.

(A) I, II, III
(B) I, III, IV
(C) II, III, IV
(D) I, II, III, IV

40. 'Foxpro' is a/an

(A) Virus
(B) Disease
(C) Computer Language
(D) Animal

41. WWW stands for

(A) Work With Web
(B) World Wide Web
(C) Word Wide Web
(D) Worth While Web

39. భారతదేశంలోని అభ్యసన కార్యక్రమాలకు సంబంధించి క్రిందనీయబడిన వాటిలో సత్యములైన వాక్యాలేవి ?

   I) భారతదేశ ఉన్నత విద్యా కార్యక్రమాలలో SWAYAM సంప్రదాయబద్ధమైనది కాదు.

   II) ప్రాచీన భారతదేశంలో దేవాలయాలు, చర్చిలు, విహారాలలో ఓరియంటల్ విద్యా కార్యక్రమాలను అందించే సంస్థలుగా భాసిల్లాయి.

   III) ఈనాటి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలే సాంప్రదాయ విద్యా కార్యక్రమాలను అందించే సంస్థలు.

   IV) ఓరియంటల్ సంస్థలు ఇండోలజిని (సంఘం, సంస్కృతి, భాష తదితరాలు) బోధిస్తాయి.

(A) I, II, III
(B) I, III, IV
(C) II, III, IV
(D) I, II, III, IV

40. 'Foxpro' అనేది ఒక

(A) వైరస్
(B) జబ్బు (రోగము)
(C) కంప్యూటర్ భాష
(D) జంతువు

41. WWW అంటే

(A) వర్క్ విత్ వెబ్
(B) వరల్డ్ వైడ్ వెబ్
(C) వర్డ్ వైడ్ వెబ్
(D) వర్త్ వైల్ వెబ్



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



42. Match the elements in Column-I with the elements in Column-II. Column-I consists of various seminars held and Column-II consists of years in which they are held. Match the elements and select the correct code.

| Column-I | Column-II |
|---|---|
| (a) Conference on conservation of Nature and Natural resources in SEA, Bangkok | (I) 1972 |
| (b) UNO conference on Human Environment | (II) 1971 (Switzerland) |
| (c) European working conference on Environmental Conservation Education | (III) 1965 |
| (d) Workshop on environmental education at University level | (IV) 1974 |
| | (V) 1971 (France) |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | II | IV | V |
| (B) | III | I | II | V |
| (C) | I | IV | V | II |
| (D) | I | II | V | III |

43. Internal communication within institutions is done through

(A) LAN (B) WAN
(C) EBB (D) MMS

44. Servers provide resources to other computers when connected to a

(A) Network (B) Mainframe
(C) Super Computer (D) Client

45. The file extension of MS Word document is Office 2007 is

(A) .pdf (B) .doc
(C) .docx (D) .txt

42. ఈ క్రింది రెండు పంక్తులివ్వబడ్డాయి. మొదటి పంక్తిలో సమాలకాలు పర్యావరణ విద్యకు సంబంధించి సమావేశాలు అయితే రెండవ పంక్తిలో అవి జరిగిన సంవత్సరాలు ఇవ్వబడినాయి. వీటిని సరిగ్గా జతపరచి సరైన కోడ్‌ను ఎంపిక చేయండి.

| పంక్తి-I | పంక్తి-II |
|---|---|
| (a) ఈశాన్య ఆసియాలో ప్రకృతి మరియు ప్రకృతి వనరుల పరిరక్షణా సమావేశం, బ్యాంకాక్ | (I) 1972 |
| (b) మానవ పర్యావరణం మీద UNO సమావేశం | (II) 1971 (స్విట్జర్లాండ్) |
| (c) పర్యావరణ పరిరక్షణ మీద ఐరోపా సమావేశం | (III) 1965 |
| (d) విశ్వవిద్యాలయ స్థాయిలో పర్యావరణ విద్య పై జరిగిన వర్క్‌షాప్ | (IV) 1974 |
| | (V) 1971 (ఫ్రాన్స్) |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | III | II | IV | V |
| (B) | III | I | II | V |
| (C) | I | IV | V | II |
| (D) | I | II | V | III |

43. సంస్థల లోపల అంతర్గత సందేశమును దీని ద్వారా చేస్తారు

(A) LAN (B) WAN
(C) EBB (D) MMS

44. సెర్వర్లు (servers) ఇతర కంప్యూటర్లకు దీనితో అనుసంధానం చేసినప్పుడు వనరులను (ఉత్పత్తి స్థానములను) సమకూర్చుతాయి

(A) జాలము (B) మెయిన్‌ఫ్రేమ్
(C) సూపర్ కంప్యూటర్ (D) కార్యార్థి

45. ఆఫీస్ 2007లో ఎమ్.ఎస్. వర్డ్ (MS Word) సాధన పత్రము యొక్క ఫైల్ విస్తరణ

(A) .pdf (B) .doc
(C) .docx (D) .txt



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



Read the passage given below and answer to the questions from **46** to **50**.

If one early June morning you are suddenly stopped in your walk by a ringing "piu-piu-piu-pee-pee-pee-piu-piu" call coming from the trees in your park or garden, you will feel your heart suddenly lifted. Look around and you may see two large, handsome, black-and-white birds with long coattails chase each other, through the trees. They are pied cuckoos, that have came from Africa and are said to announce the arrival of the greatest show on earth - The Indian Monsoon. Be assured the curtain will rise in a month or so.

To get a proper view of the on set of the monsoon, you really need to be stationed any where on the coastline of India or upto the hills. The grand show of grey clouds approaches like an airborne army preceded by cool breezes, filling the air with electric charge so that you feel very happy. Spear of lighting flickers in the sky and the sound of thunder makes you feel excited. And then, it pours. The cracked earth without any green cover sucks down the flood of water and then Mother Nature goes mad. Seeds scattered or burried like grains of sand or pebbles in the ground suddenly come to life. Shoots of plants, rocket skywards , roots plunge into the soft, spongy earth sucking up water and nutrients. It is a hint grasshoppers have been waiting for and bugs, beetles, caterpillars, centipedes etc., emerge in their billions, feasting on the fresh green plants in the fields (to the annoyance of many a farmer) as also on each other.

There are miracles and music too ; singing golden frogs appearing in large numbers in a rain-filled ditch taking part in a group song that Bollywood would have envied, they vanish the very next day. They had been waiting patiently

ఈ క్రిందనీయు బడిన పేరాలను చదివి **46** నుండి **50** వరకు ఈయబడిన ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి.

ఒక జూన్ మాసం ప్రారంభంలో ఉదయంపూట నడుస్తూ ఉంటే నువ్వు ఒక్కసారిగా నడక ఆపి "పై - పై - పై - పీ - పీ - పీ - పై - పై" అంటూ నువ్వు నడుస్తున్న పార్కు లేదా తోటలోని చెట్లు నుండి వస్తున్న మోగుతున్నట్లనిపించే పిలుపుకి నీ హృదయం హఠాత్తుగా ఉప్పొంగిన భావన కలుగుతుంది, చుట్టు ప్రక్కల పరికిస్తే నీకు రెండు అందమైన, నలుపు - తెలుపు రంగుల పొడవాటి తోకలు కలిగిన పెద్ద పక్షులు ఒక దాన్నొకటి చెట్ల మీద నుండి వెంటాడుతూ కనబడతాయి, ఇవి ఆఫ్రికా నుండి వస్తాయి. భూమి మీద సంభవించే ఒక అద్భుతం, అదే భారతీయ ఋతుపవనాల రాకకు సిద్ధంకమ్మని ప్రకటిస్తాయి. నెలకు అటు లేదా ఇటు ఋతుపవనాల తెర లేవడం తథ్యమని తెలియచేస్తాయి.

ఋతుపవనాల రాక మీద సరైన అవగాహన కలగాలంటే నీవు ఏదైనా తీర రేఖ వెంబడి లేదా కొండల మీద కొలువై ఉండాలి. శీతల గాలులతో, వాయు పదాతిదళాల వలె, చుట్టూ ఉన్న గాలిని విద్యుత్ చార్జితో నింపే, బూడిద రంగు మేఘమాలికల అద్భుత దృశ్యం నిన్నెంతో ఆహ్లాద పరుస్తుంది. ఆకాశంలో మిణుకు మిణుకు మనే కాంతి పుంజాలు, ఉరుముల నుండి ఉద్భవించే శబ్దాలు నిన్ను ఎంతో ఉత్తేజపరుస్తాయి. తరువాత వర్షం కురుస్తుంది. ఎటువంటి హరిత ఆచ్ఛాదన లేకుండా బీటలువారిన భూమి నీటి ప్రవాహాన్ని తనలోకి పీల్చుకోవడంతో "తల్లి ప్రకృతి" ఎంతో పులకించి పోతుంది. ఇసుక రేణువుల్లాగా, గులకరాళ్ళలాగా మట్టిలో కూరుకుని లేదా చెల్లా చెదురుగా విసిరివేయబడ్డ విత్తనాలలోకి జీవం ప్రవేశిస్తుంది. మొక్కల రెమ్మలు రాకెట్లలాగా ఆకాశంలోకి దూసుకు పోతుంటే వ్రేళ్ళు మాత్రం మెత్తని, స్పంజి వంటి భూమిలోని చొచ్చుకు పోయి నీరు, పోషక పదార్థాన్ని పీల్చుకుంటాయి. ఈ సూచనల కోసమే మిడుతలు వేచి ఉంటాయి. రోకలిబండలు, బీటిల్స్, బగ్స్, గొంగళి పురుగులు బిలియన్లలో పుట్టి పొలాల్లోని తాజా ఆకుపచ్చని మొక్కలతోను (వ్యవసాయదారునికి ఇష్టం లేక పోయినా) విందు చేసుకుంటాయి. అవి తమలో తాము కూడా తింటాయి.

అక్కడ అద్భుతాలు, సంగీతం కూడా గోచరిస్తాయి. వర్షపు నీరు చేరిన గుంటలలో పెద్ద సంఖ్యలో పాడగల బంగారు కప్పలు ఒక బృందగానంలో పాల్గొంటే బాలీవుడ్ వాటిని చూసి ఈర్ష్య పడేది, మర్నాటికల్లా అవన్నీ కనుమరుగైపోతాయి. అవి లోతైన భూగర్భంలోకి దాక్కొని, వర్షపు నీటిలో నానడం వలన ఒంటికి లభించే తేమని వినియోగించుకుంటూ బొబ్బలెక్కించే



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com



all through the blistering summer, deep underground, conserving whatever moisture they had soaked up. Fireflies wink through the trees in the hills, sending their greenish signals to one another in codes as precise as any we may use for our most secret messages.

All this what the birds have been waiting for. Most birds have spent the spring and summer courting and now its time to settle down. Baby birds need a lot of high protein at frequent intervals, which the rich supply of insects life so happily provides ; caterpillars were eaten up in their millions, as are furry moths, earth worms slurred down like noodles, spiky dragon flies beaten to bits to soften them up into baby food. The long-legged starks and herons get busy with fishing.

As the big guys like lions and tigers in the jungles ; they too had it relatively easy during the summer when their thirsty prey came to the water holes. Now, with water easily available, the streams and ponds all over, they need to work harder for their meals. But yes, this is perhaps compensated by the arrival of baby deer and fawns are sweet and soft, not very experienced in the merciless way of lions and tigers, even if they may seen more like a snack than a main meal. The animals get a rest from us, too as parks and sanctuaries close down, not so much out of kindness as because the roads become impede.

46. Roots plunge into water and absorb water and nutrients from the softened earth in a hint to.

(A) Caterpillars

(B) Lions and Tigers

(C) Grasshoppers

(D) Dragonflies

వేసవి దాటిపోయేంత వరకు ఎంతో ఓపిగ్గా వేచి ఉంటాయి. మిణుగురు పురుగులు కొండమీది చెట్లమీద రెపరెపలాడుతూ తను ఆకుపచ్చని సంకేతాన్ని ఒక దానికొకటి సంక్షిప్త సందేశాల్ని మనం రహస్య సందేశాలు పంపినట్లుగానే పంపుతాయి.

పక్షులన్నీ వీటి కోసమే ఎదురు చూస్తూ ఉంటాయి. అనేక పక్షులు వసంత, వేసవి ఋతువులలో ఎంత తిరిగినా ఇప్పుడు ఒక చోట స్థిరపడే కాలం ఆసన్నమయింది. పక్షి పిల్లలకు చాలా మాంసకృత్తులు కలిగిన ఆహారం తరచు విరామాలలో అందించవలసి ఉంటుంది. వాటికి కావలసిన ఆహారాన్ని సరఫరా చేయడానికి కీటక సామ్రాజ్యం సంతోషంగా ముందుకు వస్తుంది. గొంగళి పురుగులు మిలియన్ల సంఖ్యలో తినబడతాయి బొచ్చు చిమ్మెటలు అనేక జీవులకు ఆహారమవుతాయి వానపాములు నూడల్స్ లాగా, తూనీగలు ముక్కలుగా తెగి, మెత్తగా పక్షి పిల్లలు తినే విధంగా చేయబడతాయి. పొడవాటి కాళ్ళ స్టార్క్‌లు, హెరాన్స్ చేపల వేటలో నిమగ్నమవుతాయి.

పెద్ద జంతువులైన సింహాలు, పులులు అడవుల్లో ఉంటాయి వేసవిలో వీటికి ఆహారం నీటి బుగ్గల దగ్గరకు వచ్చినప్పుడు దొరకడం సాపేక్షంగా చాలా సులభము. ఋతుపవనాల కాలంలో ప్రవాహాలు, చెరువులు సర్వత్రా నిండి ఉండడం వలన పులులు, సింహాలకు వాటి ఆహారం కోసం ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది. అయితే అనుభవరాహిత్యం కలిగి, నిర్దయాగుణం కలిగిన పులులు, సింహాల గురించి తెలియని పిల్ల జింకలు తియ్యగా, మెత్తగా ఉండే ఏడాది వయసుగల లేడి పిల్లలు ఈ క్రూరమృగాల బారిన పెద్ద జీవులకు పరిహారంగా బహుశః దొరుకుతాయి. అయితే ఈ అల్ప జీవులు పులులు, సింహాలకు చిన్న అల్పాహారమేగాని పూర్తి భోజనం మాత్రం కాదు. పార్కులు అభయారణ్యాలను మూసివేయడం వలన ఈ జంతువులకు విశ్రాంతి దొరుకుతుంది. అంతేకాక ఈ కాలంలో రోడ్డు మార్గాలు కూడా దాటడానికి ఆమోదయోగ్యం కాదు. ఈ కారణాల వలననే పార్కులు, అభయారణ్యాలు మూసివేయడం జరుగుతుంది కాని జంతువుల మీద ప్రేమతో మాత్రం కాదు.

46. వ్రేళ్ళు నీటిలోనికి చొచ్చుకొని పోయి నీరు, పోషకాల్ని మెత్తబడిన భూమి నుండి పీల్చుకోవడం క్రింది వాటిలో వేటికి అది ఒక సూచనగా పరిగణించబడుతుంది.

(A) గొంగళి పురుగులు

(B) సింహాలు, పులులు

(C) మిడుతలు

(D) తూనీగలు



Scanned with CamScanner

www.ksetbeechiacademy.com


47. Which of the following statements are true ?

I) Baby birds enjoy rainy season since they get good insect food.

II) It is easy for the Tigers to get prey in rainy season than in summer.

III) The winged messengers bring the message that rain coming soon.

IV) Pied cuckoos sing as if they are taking part in a group song making Bollywood jealous.

V) Baby deers donot constitute a big meal to Tigers

(A) I, III, V (B) II, IV

(C) I, II, III (D) I, II, III, IV, V

48. Who does not like the bugs, caterpillars etc., enjoying by eating green plants according to this passage ?

(A) Humans (B) Pied cuckoos

(C) Baby deers (D) Agriculturist

49. According to the author what approaches us like an air-borne army, brings cool breezes ?

(A) The winged messengers

(B) Monsoon

(C) Grey clouds

(D) Coastline

50. Which of the following statements are true with regards to pied cuckoos ?

I) Pied cuckoos arrival is an indication of on set of monsoon in India.

II) They are small black and white birds.

III) They have long coattails.

IV) They came from Africa and Europe.

(A) I, II (B) II, III

(C) I, III (D) I, II, III, IV

47. క్రింది వాటిలో ఏ వాక్యాలు సరైనవి ?

I) పక్షి పిల్లలు వర్షా కాలాన్ని ఎంతో ఆనందిస్తాయి ఎందుకంటే వాటికి తగినంత కీటకాల ఆహారం లభిస్తుంది.

II) పులులకు వేసవిలో కన్నా వర్షా కాలంలో ఆహారం సులభంగా దొరుకుతుంది.

III) వర్షాలు వస్తున్నాయనే సందేశాన్ని రెక్కల వార్తాహరులు మోసుకు వస్తారు.

IV) పైడ్ కోకిలలు బృందగానంలో పాల్గొనడంతో బాలీవుడ్ ఈర్ష్యకు లోనవుతుంది.

V) జింక పిల్లలు పులులకు పూర్తి భోజనం మాత్రం కాదు.

(A) I, III, V (B) II, IV

(C) I, II, III (D) I, II, III, IV, V

48. ఈ పేరాలో ఇచ్చిన విషయం ప్రకారం క్రింది వారిలో ఎవరికి గొంగళి పురుగులు, బగ్స్ పచ్చని మొక్కల్ని తింటూ ఆనందించడం ఇష్టం లేదు ?

(A) మనుషులకు (B) పైడ్ కోకిలకు

(C) జింక పిల్లలు (D) రైతులు

49. రచయిత మాటల ప్రకారం క్రింది వాటిలో ఏవి మనల్ని వాయు పదాతి దళాలుగా వెంబడించి చల్లనిగాలుల్ని అందిస్తాయి ?

(A) రెక్కల వార్తా హరులు

(B) ఋతుపవనాలు

(C) బూడిద రంగు మేఘ మాలికలు

(D) తీర రేఖ

50. పైడ్ కుక్కూస్‌కు సంబంధించి క్రింది వాటిలో ఏ వాక్యాలు సరైనవి ?

I) పైడ్ కుక్కూస్ రాకతో భారతదేశంలో ఋతుపవనాల రాకకు సూచన

II) అవి నలుపు – తెలుపు రంగుల చిన్న పక్షులు

III) వాటికి పొడవైన తోకలుంటాయి

IV) అవి ఆఫ్రికా, యూరోప్ నుండి ఇక్కడకు వస్తాయి

(A) I, II (B) II, III

(C) I, III (D) I, II, III, IV



Scanned with CamScanner